# అన్ని అవసరాలూ తీర్చేలా..




**పిల్లలు** ఆన్‌లైన్ క్లాసులకు అటెండ్ అవుతున్నారా? ఏవైనా ఎడ్యుకేషన్ యాప్‌లు వాడుకునేందుకు మంచి ట్యాబ్ కోసం వెతుకుతున్నారా? వర్క్‌ఫ్రమ్ హోమ్ సమయంలో మీరు హై-స్పీడ్ మల్టిటాస్కింగ్ చేయాలనుకుంటున్నారా? అయితే, ఆనర్ ప్యాడ్ 9 ట్యాబ్‌ని ప్రయత్నించొచ్చు. 12.1 అంగుళాల 2.5 కే డిస్‌ప్లేతో పిల్లలకు స్పష్టమైన విజువల్స్‌ని అందిస్తుంది. ఎక్కువ సమయంపాటు స్క్రీన్ చూసినా.. కళ్లు ఒత్తిడికి గురవ్వకుండా ఐ ప్రొటెక్షన్ ద్వారా రక్షణను ఇస్తుంది. స్నాప్‌డ్రాగన్ 6 జెన్ 1 ప్రాసెసర్‌తో మీరు వర్క్, ఎడిటింగ్, వీడియో కాల్స్.. అన్నీ ల్యాగ్ లేకుండా పూర్తి చేసేయొచ్చు. 8 సౌండ్ స్పీకర్లు.. ఇంట్లోని ప్రతిమూలలో థియేటర్ లెవెల్ ఆడియో అనుభూతిని అందిస్తాయి. 8 జీబీ ర్యామ్ + 256 జీబీ స్టోరేజ్ ఉంది. బ్యాటరీ సామర్థ్యం 8,300 ఎంఏహెచ్. 17 గంటల బ్యాటరీ బ్యాకప్ ఉంది. బరువు కూడా చాలా తక్కువ. 550 గ్రాములే!! అంతేకాదు.. ఉచిత ఆనర్ బ్లూటూత్ కీబోర్డ్ & ఫ్లిప్ కవర్ ఆఫీస్ వర్క్ లేదా స్టడీస్‌లో అదనపు సౌలభ్యాన్ని అందిస్తాయి. ఒకే ట్యాబ్లెట్.. మొత్తం కుటుంబానికి ఉపయోగపడేలా ఆనర్ ప్యాడ్ 9 అద్భుతమైన ఎంపిక.

**ధర:** రూ. 20,999

**దొరుకుచోటు:** https://l1nq.com/n72KD

# గదిలో స్వచ్ఛమైన గాలి!



**మీ ఇంట్లో** గాలి ఎంత స్వచ్ఛంగా ఉందో తెలుసా? రోజూ మనకు తెలియకుండానే హానికరమైన దుమ్ము కణాలు, వైరస్‌లు, హానికరమైన వాయువులు మన ఊపిరితిత్తుల్లోకి వెళ్లిపోతుంటాయి. పిల్లలు, వృద్ధులు, అలర్జీ ఉన్నవారికి ఇది మరింత ప్రమాదకరం. ఈ సమస్యకు కోవే ఎయిర్ మెగా 150 పరికరం సరైన పరిష్కారం. దీని స్పెషల్ ట్రూ హెపా ఫిల్టర్ గాలిలోని వైరస్‌లు, బ్యాక్టీరియా, అలర్జన్లు, అతి సూక్ష్మమైన ధూళికణాలను వడపోస్తుంది. ప్రత్యేక యాంటీ వైరస్ గ్రీన్ టెక్నాలజీ కారణంగా.. దీంట్లో బ్యాక్టీరియా చిక్కుకోవడమే కాదు నాశనం అవుతుంది కూడా. 3-స్టేజ్ ప్యూరిఫికేషన్ ద్వారా దుమ్ము, ధూళి నుంచే కాదు.. ఇతర దుర్వాసనలు, హానికర వాయువులనూ అడ్డుకుంటుంది. గాలి నాణ్యతను స్మార్ట్ సెన్సర్ గుర్తించి... ప్యూరిఫయర్ ఫ్యాన్ స్పీడ్‌ను సర్దుబాటు చేస్తుంది. దీని ఫిల్టర్ లైఫ్ 8,500 గంటలు ఉండటంతో ఫిల్టర్ రీప్లేస్ ఖర్చు తక్కువ.

**ధర:** రూ. 13,900

**దొరుకుచోటు:** https://encr.pw/jdgc3

# కూల్‌గా.. పవర్ ఫుల్‌గా!!

**ఈ వేసవిని** కూల్‌గా ఫేస్ చేయాలంటే.. పవర్ ఫుల్ ఏసీ కావాల్సిందే. అయితే, కరెంటు బిల్లు మాత్రం లైట్ రావాలి.. అప్పుడు ఏంటి ఆప్షన్? తక్కువ పవర్ వినియోగించే ఏసీ కావాలి. అలాంటప్పుడు ఎల్‌జీ 1 టన్ 5 స్టార్ డ్యూయల్ ఇన్వర్టర్ స్ప్లిట్ ఏసీ సరైన ఎంపిక. డ్యూయల్ ఇన్వర్టర్ కంప్రెసర్ సహాయంతో వేగంగా చల్లబడే కూలింగ్ అందిస్తుంది. ఏఐ కన్వర్టబుల్ 6-ఇన్-1 టెక్నాలజీతో అవసరానికి అనుగుణంగా పవర్ సేవ్ చేయవచ్చు. 100% కాపర్ ట్యూబ్స్‌తో దీర్ఘకాలం మన్నుతుంది. హెచ్‌డీ ఫిల్టర్, యాంటీ వైరస్ ప్రొటెక్షన్ మీ ఇంటి గాలిని పరిశుభ్రంగా ఉంచుతుంది. 4-వే స్వింగ్ ఉన్న ఈ ఏసీ గది లోపల ప్రతి మూలకూ సమానంగా చల్లదనాన్ని పంపుతుంది. 5 స్టార్ రేటింగ్‌తో తక్కువ విద్యుత్‌ని ఖర్చు చేస్తుంది. మాన్సూన్ మోడ్, స్మార్ట్ డయాగ్నోసిస్, ఆటో క్లీనింగ్, లో గ్యాస్ డిటెక్షన్ వంటి అధునాతన ఫీచర్లతో ఇది అన్ని సీజన్లకు సరిగ్గా సరిపోతుంది.




**ధర:** రూ. 40,290

**దొరుకుచోటు:** https://encr.pw/hrHUp

# అధునికం.. అంతే స్లిమ్!!




**ఇప్పుడు** అన్ని అవసరాలకూ ఇంట్లో కచ్చితంగా ల్యాప్‌ట్యాప్ ఉండాల్సిందే. అయితే, హై ఎండ్ కాన్ఫిగరేషన్‌లో ల్యాపీ కొనాలంటే.. ఎక్కువ బడ్జెట్ అవుతుంది. మరైతే.. అంత ఖర్చు చేయలేని వారి పరిస్థితి ఏంటి? ఏముంది.. చువీ హీరో బుక్ ప్రో (Chuwi HeroBook Pro)ని ప్రయత్నించొచ్చు. ఈ స్లిమ్ ల్యాపీపై జెట్ స్పీడ్ వేగంతో పని చేసుకోవచ్చు. విద్యార్థులు, వృత్తి నిపుణులు, వ్యాపార అవసరాల కోసం దీన్ని ప్రత్యేకంగా రూపొందించారు. ఇంటెల్ సెలెరాన్ ఎన్4020 ప్రాసెసర్‌తో వేగవంతమైన పనితీరును అందిస్తుంది. 8 జీబీ ర్యామ్, 256 జీబీ ఎస్‌ఎస్‌డీ స్టోరేజ్ వల్ల మల్టిటాస్కింగ్ సులభంగా చేసుకోవచ్చు. 1 టీబీ వరకు స్టోరేజీని పెంచుకునే అవకాశం ఉన్నది. దాంతో డేటా స్టోరేజీ గురించి కూడా ఆందోళన అక్కర్లేదు. 14.1 అంగుళాల ఎఫ్‌హెచ్‌డీఐ పీఎస్ స్క్రీన్ ప్రకాశవంతమైన, స్పష్టమైన విజువల్స్ అందిస్తుంది. 9 గంటల బ్యాటరీ బ్యాకప్‌తో ఒకసారి చార్జ్ చేస్తే రోజంతా పనులు సాఫీగా సాగుతాయి. స్లిమ్ బాడీ డిజైన్ వల్ల ఎక్కడికైనా సులభంగా తీసుకెళ్లవచ్చు. విండోస్ 11, యూఎస్‌బీ 3.0, మినీ- హెచ్‌డీఎంఐ, వెబ్‌క్యామ్, 2.4 జీ/5 జీ డ్యూయల్ బ్యాండ్ వైఫై ఫీచర్లతో విద్యార్థులు, వృత్తి నిపుణులు, పర్యాటకులు అందరికీ బెస్ట్ ఆప్షన్.

**ధర:** రూ. 16,999

**దొరుకుచోటు:** https://l1nq.com/Gx5JJ